సంపుటి :02 సంచిక :126 పేజీలు :05
వెల ₹5
# అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people
మంగళవారం 08, జూలై 2025



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును శాలువాతో సన్మానిస్తున్న ఆ పార్టీ నేత రాణాప్రతాప్ రెడ్డి

## సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది ..



ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

02




వారసత్వ ఆస్తి మార్పిడి (సక్సేషన్) చేయడంలో రెవెన్యూ అధికారులు కొందరు పెద్ద మొత్తంలో ముడుపులను ఆశిస్తున్నారు. టార్గెట్ మేరకు డబ్బు అందకపోతే సక్సేషన్ దరఖాస్తులను పెండింగ్ లో పెడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు పక్కన పెట్టి కొర్రీలు పెడుతూ దరఖాస్తుదారులను తిప్పకుంటున్నారు. తాజాగా హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలో వెలుగులోకి వచ్చిన ఓ ఘటన ఇందుకు నిదర్శనం. కొత్తగా అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం ప్రకారం సక్సేషన్ కోసం దరఖాస్తు చేసిన తర్వాత నెల రోజుల్లోపు ప్రాసెస్ పూర్తి కావాల్సి ఉంది. కానీ, హసన్ పర్తి మండలంలోని భీమారం రెవెన్యూ గ్రామం నుంచి సక్సేషన్ కోసం ఓ మహిళ దరఖాస్తు చేసి రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు నోటీసులే జెనరేట్ కాలేదు. మధ్యవర్తి ద్వారా రెవెన్యూ అధికారి ఒకరు డిమాండ్ చేసిన అక్షరాల రూ.లక్ష సదరు మహిళ ముట్టజెప్పకపోవటమే ఇందుకు కారణమని తెలిసింది. దీంతో సక్సేషన్ కావడానికి కాలయాపన జరుగుతున్నట్లు సమాచారం.

- అక్షరదర్బార్, హనుమకొండ

# రూ.లక్ష

## మధ్యవర్తి ద్వారా దరఖాస్తుదారుకు సమాచారం

- అమ్మో అంత డబ్బు ఇవ్వలేనన్న దరఖాస్తుదారు
- జెనరేట్ కాని నోటీసులు... ఆఫీసు చుట్టూ తిరుగుతున్న బాధితురాలు
- దరఖాస్తు చేసి రెండు నెలలు కావస్తున్న వైనం
- తాజాగా హసన్ పర్తి మండలంలో వెలుగులోకి వచ్చిన బాగోతం ఇది

02



## పసిమొగ్గలపై బండెడు భారం

- బ్యాగులు మోసే యంత్రాల్లా ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు
- అవసరం లేని వస్తువులు, వర్క్‌బుక్స్ కొనిపిస్తున్న యాజమాన్యాలు
- కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు బుట్టదాఖలు
- ఏళ్ల తరబడి మోసి అనారోగ్యం పాలవుతున్న పిల్లలు
- స్కూళ్లలో అమలు కాని.. జీవో నంబర్ 22

04



02

## రోడ్ రోలర్‌తో సైలెన్సర్లు ధ్వంసం

సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు

# సాగులో ఉన్న ఆదివాసీలకు పట్టాలు ఇవ్వాలి

అక్షరదర్బార్, వెంకటాపురం (నూగూరు): ఆదివాసీలు సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు అసైన్డ్ పట్టాలు ఇవ్వాలని తెలంగాణ భూమిపుత్ర ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ మేడ వేణుగోపాల్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భూమిపుత్ర ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూనెం రామ చంద్రరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గత 30 సంవత్సరాలుగా ఆదివాసీలు సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు అసైన్మెంట్ కమిటీ వేసి ఆదివాసులకు పట్టాలు మంజూరు చేయకపోవడంతో ఆదివాసీలు అన్యాయానికి గురవుతున్నారని, ప్రభుత్వం నుంచి పొందవలసిన సంక్షేమ పథకాలు అందకుండా నష్టపోతున్నారని అన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలు సాగులో ఉన్న భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుండా, వలస గిరిజనేతరులకు అక్రమంగా క్రయవిక్రయాలు జరిపిన భూములకు పట్టాలను మంజూరు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. షెడ్యూల్ ప్రాంతంలో అర్హత కలిగిన ఆదివాసులకు మాత్రం అసైన్మెంట్ కమిటీ వేసి పట్టాలు ఇవ్వకపోవడం వల్ల ఆ గత 30 సంవత్సరాలుగా ఆదివాసీలు నష్టపోయారని, ఆదివాసీ సాగు భూమి సమస్యపై ఆదివాసీ ఎమ్మెల్యేలు, మంత్రులు అసెంబ్లీలో చర్చించి వెంటనే అసైన్మెంట్ కమిటీ జీవోను జారీ చేసి ఆదివాసులు సాగులో ఉన్న భూములకు అసైన్మెంట్ పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీఏఎస్ మండల అధ్యక్షులు తాటి లక్ష్మణ్, కోరం ప్రసాద్, సోడి మోహన్రావు, సోడి



హరిబాబు, బాడిస సమ్మక్క, ముదం సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ క్లినిక్ ల తనిఖీ

అక్షరదర్బార్, భూపాలపల్లి: ఇంచార్జి డీఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మూడు ఆర్ఎంపీ, పీఎంపీ చికిత్స కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విధిగా ప్రథమ చికిత్స కేంద్రం అని బోర్డు పెట్టాలని అన్నారు. రోగ నిర్ధారణ చేసి మందులు ఇవ్వటం, ఇంజక్షన్లు చేయవద్దని తెలిపారు. ఎటువంటి వైద్య మందుల చిట్టిని వాడకూడదని, సెలైన్ బాటిల్స్ ఎక్కించడం చేయకూడదని, రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, చేయరాదని, అధిక మోతాదు మందులు వాడడం, రక్త పరీక్షలు, అబార్షన్లు చేయడం కాన్పులు నిర్వహించడం వంటివి చేయరాదని హెచ్చరించారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించి అర్హతగల ఆసుపత్రులకు పంపించవలెనని సూచించారు. గతంలో కూడా వీరికి నోటీసులు ఇవ్వనైనదని, నిబంధనలను అతిక్రమించి చికిత్స చేసిన వారిపై ప్రభుత్వ ఆదేశానుసారం కఠిన చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. వారి పక్కనున్న మెడికల్ షాపులను సందర్శించి ఆర్ఎంపీల ప్రిస్కిప్షన్ లోని మందులు అమ్మరాదని, అమ్మితే మెడికల్ షాపులు సీజ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి, డెమో శ్రీదేవి, భూపాలపల్లి హెచ్ వి, ఏఎన్ఎం పాల్గొన్నారు.



# రూ.లక్ష

## వారసత్వ ఆస్తి మార్పిడి చేయడం కోసం డిమాండ్




- మధ్యవర్తి ద్వారా దరఖాస్తుదారుకు సమాచారం
- అమ్మో అంత డబ్బు ఇవ్వలేనన్న దరఖాస్తుదారు
- జెనరేట్ కాని నోటీసులు... ఆఫీసు చుట్టూ తిరుగుతున్న బాధితురాలు
- దరఖాస్తు చేసి రెండు నెలలు కావస్తున్న వైనం
- తాజాగా హసన్ పర్తి మండలంలో వెలుగులోకి వచ్చిన బాగోతం ఇది

**అక్షరదర్బార్, హనుమకొండ** : వారసత్వ ఆస్తి మార్పిడి (సక్సేషన్) చేయడంలో రెవెన్యూ అధికారులు కొందరు పెద్ద మొత్తంలో ముడుపులను ఆశిస్తున్నారు. టార్గెట్ మేరకు డబ్బు అందకపోతే సక్సేషన్ దరఖాస్తులను పెండింగ్ లో పెడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు పక్కన పెట్టి కొర్రీలు పెడుతూ దరఖాస్తుదారులను తిప్పుకుంటున్నారు. తాజాగా హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలో వెలుగులోకి వచ్చిన ఓ ఘటన ఇందుకు నిదర్శనం. కొత్తగా అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం ప్రకారం సక్సేషన్ కోసం దరఖాస్తు చేసిన తర్వాత నెల రోజుల్లోపు ప్రాసెస్ పూర్తి కావాల్సి ఉంది. కానీ, హసన్ పర్తి మండలంలోని భీమారం రెవెన్యూ గ్రామం నుంచి సక్సేషన్ కోసం ఓ మహిళ దరఖాస్తు చేసి రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు నోటీసులే జెనరేట్ కాలేదు. మధ్యవర్తి ద్వారా రెవెన్యూ అధికారి ఒకరు డిమాండ్ చేసిన అక్షరాల రూ.లక్ష సదరు మహిళ ముట్టజెప్పకపోవటమే ఇందుకు కారణమని తెలిసింది. దీంతో సక్సేషన్ కావడానికి కాలయాపన జరుగుతున్నట్లు సమాచారం.

### - మే 15న దరఖాస్తు

భీమారం రెవెన్యూ గ్రామంలో 2023 ఆగస్టు 16న ఓ వ్యక్తి చనిపోయాడు. ఆయనకు భార్య, కొడుకు ఉన్నారు. హసన్ పర్తి మండల తహసిల్దార్ కార్యాలయం నుంచి 2024 మే 16న ఫ్యామిలీ సర్టిఫికెట్ పొందారు. భీమారం రెవెన్యూ గ్రామం పరిధిలో చనిపోయిన వ్యక్తి పేర మూడు సర్వే నంబర్లలో ఉన్న 2.08 ఎకరాలు భూమి ఉంది. తన భర్త పేరు ఉన్న ఈ భూమిని వారసత్వ ఆస్తి మార్పిడి ద్వారా తన పేరు మార్చాలని కోరుతూ మృతుడి భార్య గత మే నెల 15వ తేదీన మీసేవ ద్వారా హసన్ పర్తి తాసిల్దార్ కు దరఖాస్తు చేశారు. తన భర్త చనిపోయిన డెత్ సర్టిఫికెట్ కూడా దరఖాస్తు వెంట జత చేశారు. కొత్తగా అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం ప్రకారం దరఖాస్తు తమ లాగిన్ లోకి వచ్చిన వెంటనే తహసిల్దార్ నోటీసులను జెనరేట్ చేయాల్సి ఉంది. దరఖాస్తుదారు పేర్కొన్న సర్వేనెంబర్లలోని ఆస్తిని మార్పిడి చేయడానికి అభ్యంతరాలు ఏమైనా ఉంటే వారం రోజుల్లోగా తెలపాలని పేర్కొంటూ దరఖాస్తుదారుకు సహా మున్సిపల్, ఇతర శాఖల కార్యాలయాలకు ఈ నోటీసులు వెళ్లాల్సి ఉంది. వారం రోజుల గడువు ముగిసిన తర్వాత నోటీసు జారీ అయిన తేదీ నుంచి 30 రోజుల్లోగా రెవెన్యూ అధికారులు సక్సేషన్ ప్రక్రియను చేయాల్సి ఉంది. లేదంటే నోటీసు జారి అయిన 30 రోజుల తర్వాత ఆటోమేటిక్ గా దరఖాస్తుదారు కోరినట్లు సక్సేషన్ కానుంది.

### - ఇక్కడేమి జరిగిందంటే..

మృతుడి భార్య సక్సేషన్ కోసం దరఖాస్తు చేసిన తర్వాత హసన్ పర్తి మండల తహసిల్దారు కార్యాలయం నుంచి నోటీసులు జనరేట్ కాలేదు. కానీ రెవెన్యూ ఇన్ స్పెక్టర్ (ఆర్ఐ) ఒకరు నేరుగా రంగంలోకి దిగారు. సక్సేషన్ కోసం దరఖాస్తుదారు పేర్కొన్న భూమిని పరిశీలించేందుకు రెండు రోజుల తర్వాత ఒక ప్రైవేటు సర్వేయర్ ను పంపారు. ఆ సర్వేయర్ భీమారం గ్రామానికి వచ్చి దరఖాస్తుదారు వారసత్వ ఆస్తి మార్పిడికి పేర్కొన్న మూడు సర్వేనెంబర్లలోని భూమిని సర్వే చేశారు. దీనికి మృతుడి భార్యతో పాటు కుమారుడు కూడా హాజరయ్యారు. ఈ క్రమంలో మధ్యవర్తిగా వ్యవహరించిన ప్రైవేట్ సర్వేయర్ సక్సేషన్ కోసం రూ.లక్ష ఖర్చు వస్తుందని చెప్పాడు. అంత డబ్బు ఇచ్చుకోలేమని, రూ. 10 వేలు లేదా రూ.20 వేలు ఇవ్వగలమని దరఖాస్తుదారు పేర్కొన్నట్లు తెలిసింది. అయితే ఏమి చేయలేమని ప్రైవేట్ సర్వేయర్ చెప్పినట్లు సమాచారం. ఆ తర్వాత దరఖాస్తుదారు ఆర్ఐతో పాటు మండల తహసిల్దార్ ను కలిసినట్లు తెలిసింది. ఏదో ఒక కారణం చెపుతూ సక్సేషన్ చేసేందుకు అధికారులు కాలయాపన చేస్తున్నట్లు సమాచారం. అంతేకాదు ఇప్పటివరకు నోటీసులే జెనరేట్ కాలేదని సమాచారం. నోటీసు జెనరేట్ ఐతే జెనరేట్ అయిన రోజు నుంచి 30 రోజుల్లో గా సక్సేషన్ ప్రాసెస్ పూర్తి కావాల్సి ఉన్నందున తాము ఆశిస్తున్న డబ్బు రాకపోతుండటంతో నోటీసులే జెనరేట్ చేయటం లేదని తెలుస్తుంది. తద్వారా చట్టాలు ఎన్ని మారినా అధికారులు తాము అనుకున్నదే చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది.

# రోడ్ రోలర్ తో సైలెన్సర్లు ధ్వంసం

## సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

## ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు



అక్షరదర్బార్, హనుమకొండ: ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసినా వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్ పై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు వాహనదారులను హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు మంగళవారం కేయూసీ జంక్షన్ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్తో ధ్వంసం చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత మూడు నెలల కాలంలో ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనీఖీల్లో నిబంధనలు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించడంతో పాటు వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో 311కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ద్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 275 కాగా కాజీపేట 111, వరంగల్ 75 వున్నాయి. అనంతరం ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ సీపీ అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరీత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకొని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సత్యానారాయణ, వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్లు రామకృష్ణ, సీతారెడ్డి, వెంకన్నతో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక స్వావలంబన పొందాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




అక్షరదర్బార్, పర్వతగిరి: కృత్రిమ ఆభరణాల తయారీ శిక్షణ పొంది మహిళలు ఆభరణాలను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆర్థిక స్వావలంబన పొందాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో మదర్ తెరిసా మండల సమాఖ్య ఆధ్వర్యంలో నాబార్డ్ వరంగల్ వారి సహకారంతో గ్రామాల మహిళలకు వారం రోజులపాటు నిర్వహించే కృత్రిమ ఆభరణాలు తయారు చేయడంలో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృత్రిమ ఆభరణాల తయారీ శిక్షణను సద్వినియోగం చేసుకొని, తమ స్వంతంగా ఆభరణాలను తయారు చేసి విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా స్వతంత్రులు కావడానికి ఇది ఒక మంచి మార్గమని అన్నారు. ఆభరణాల నమూనాలను ఎలా రూపొందించాలో, వివిధ పదార్థాలను ఉపయోగించి ఆభరణాలను ఎలా తయారు చేయాలో కూడా నేర్పిస్తారని అన్నారు. శిక్షణ పొందిన వారికి తమ ఉత్పత్తులను ఎలా విక్రయించాలో కూడా సూచనలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పీ సీఈవో రామిరెడ్డి, ఎల్డీఎం రాజు, డీఈవో జ్ఞానేశ్వర్, జర్నలిస్టు బరిగెల శివ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది...

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.....

అక్షర దర్బార్/కేసముద్రం : రాష్ట్రంలో ప్రజలు ఏర్పాటు చేసుకున్న ఇందిరమ్మ ప్రజాపాలన ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని గత ప్రభుత్వం చేసిన అప్పులను కడుతూనే ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు, మంగళవారం మహబూబాబాద్, కేసముద్రం మండలంలో 400 కోట్ల అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, గిరిజన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దేవాదాయ అటవీ శాఖ మంత్రి సురేఖ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు ముందుగా ఎమ్మెల్యే మురళి నాయక్ అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ మహబూబాబాద్ నియోజకవర్గ సంక్షేమానికి 400 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించుకున్నామని అందులో భాగంగా ఐదు కోట్ల రూపాయలతో 33 కేవి సబ్ స్టేషన్,బేతోల్ నుంచి సోమ్లా తండా వరకు 20 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం, జమాండ్లపల్లి నేషనల్ హైవే నుంచి 20 కోట రూపాయలతో బి టి రోడ్డు 5 కోట్ల రూపాయలతో సెంట్రల్ డ్రగ్ స్టోర్. గిరిజన అభివృద్ధి నిధుల నుంచి నేషనల్ హైవే నుంచి రాజలిపేట వరకు రోడ్డు ఏర్పాట్లు సుమారు 50 కోట్ల రూపాయలతో కేసముద్రం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేసుకుంటున్నామని తెలిపారు మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర మంత్రులకు ఎమ్మెల్యే కొన్ని వినతులు అందించారు అందులో భాగంగా మానుకోటకు పట్టణం పైనుంచి వెళ్తున హై లెవెల్ విద్యుత్ లైన్లను తొలగించాలని, దానికి కోసం 7కోట్ల నిధులు అందించాలని మహబూబాబాద్ ప్రజల చిరకాల వాంఛ అయిన ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదవాని సంక్షేమానికి ఎటువంటి ఇబ్బంది జరగకుండా 17 నెలల ప్రజా పాలనలో ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్ ను అందిస్తున్నామని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చామని 500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఇవే కాకుండా రైతు సంక్షేమానికి పది 10 సంవత్స



రాల పాలనలో గత బి ఆర్ ఎస్ పాలనా లో 15 వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తే మా ఇందిరమ్మా పాలనలో 21 వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందని అన్నారు. తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో టింగ్ టింగ్ మంటూ వేసామని గుర్తు చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో మొదటి విడత గా 4లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చామని, మహబూబాబాద్ లో 4 వేల ఇందిరమ్మా ఇండ్లు మంజూరు చేశామన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రాన్ని దివాలా తీసింది కాక కేటీఆర్ మమ్మల్ని విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,దన సరి సీతక్క, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్,ఎంపీ బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఓపెన్ స్కూల్ ప్రాస్పెక్టస్ విడుదల



అక్షర దర్బార్, చిట్యాల : ఓపెన్ స్కూల్ ప్రాస్పెక్టస్ (సంపుటిక)ను చిట్యాల మండల విద్యాశాఖ అధికారి కోటపాక రఘుపతి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువు మధ్యలో మానేసిన విద్యార్థులను గుర్తించి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్‌లో చేర్చేలా కార్యాచరణ తీసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని గ్రామాల వారీగా విస్తరించి, మళ్లీ చదువు కొనసాగించేలా ప్రోత్సహించాలని సూచించారు. డీపీఎం గోవింద్ చౌహన్ మాట్లాడుతూ, ఓపెన్ స్కూల్ ద్వారా వయోజనులు విద్యా అవకాశాలు వినియోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు ఊర్మిళాదేవి, ఝాన్సీ రాణి, ఏపీఎం మంజుల, మండల సమాఖ్య ప్రతినిధులు ఉమ, స్వప్న, నిర్మల, ఉపాధ్యాయులు శ్రీరాం రఘుపతి, బొమ్మ రాజమౌళి, బుర్ర సదయ్య, సీఆర్‌పీలు ఏ.రాజు, డి.రాజు, తిరుపతి పాల్గొన్నారు.

# బీజేపీ స్టేట్ చీఫ్‌ను కలిసిన గోగుల



అక్షర దర్బార్, నర్సంపేట : ఇటీవల నూతనంగా ఎంపికైన రాష్ట్ర బిజెపి చీఫ్ నరప రాజు రామచంద్రారావును నర్సంపేట బిజెపి నాయకుడు, వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి డాక్టర్ రానా ప్రతాపరెడ్డి అందిస్తున్న సేవలను రామ చంద్రారావు కొనియాడారు భారతీయ జనతా పార్టీలో భవిష్యత్తు అంతా నీదే అంటూ ఆయనకు ఆశీస్సులు అందించారు. త్వరలో నర్సంపేటకు వచ్చి భారతీయ జనతా పార్టీ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.



# పడకేసిన పారిశుధ్యం

## పరకాల వీధుల్లో ఎక్కడి చెత్త అక్కడే..

**కంపు కొడుతున్న డ్రైనీజీలు**

**రాత్రి వేళలో వెలగని వీధిలైట్లు**

**నిద్రమత్తులో అధికారులు**

**చర్యలు తీసుకోవాలని ప్రజల వేడుకోలు**





అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణ మున్సిపాలిటీలో ఎక్కడ చెత్త అక్కడే కనబడుతున్న పట్టించుకోకుండా ఉంటున్న మున్సిపాలిటీ అధికారులు. వర్షాకాలంలో వీధులు చెత్తచెదారంతో నిండిపోతున్నాయని పలువురు మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ ఇన్ కార్యక్రమంలో తెలిపినట్లు సమాచారం. కానీ సంబంధిత ఇన్చార్జీలు వీధులను పట్టించుకోకుండా ఉండడంతో చెత్తాచెదారంతో దోమలు ప్రబలి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ప్రజలు పేర్కొంటున్నారు.

**డివైడర్లపై పెరిగిన పిచ్చి మొక్కలు..**

పట్టణ సుందరీకరణలో భాగంగా డివైడర్ నిర్మించి వాటిపై పచ్చని చెట్లను ఏర్పాటు చేసిన వాటి పర్యవేక్షణ కరువైంది. డివైడర్లపై పచ్చని చెట్లకన్న పిచ్చి మొక్కలు ఎక్కువగా పెరిగి చెట్లను పెరగకుండా చేస్తున్నాయని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు.

**రాత్రి వేళలో వేలగాని వీధిలైట్లు..**

పరకాల పట్టణంలో డివైడర్ పైన పాత ఎటిఎం సెంటర్ నుండి గ్రేన్ మార్కెట్ వరకు ఉన్న వీధిలైట్లు రాత్రి వేళ వేలకుండా ఉండటంతో ప్రమాదాలకు అవకాశం ఉంది. సంబంధిత అధికారులు వెంటనే పరకాల పట్టణంలో వీధులను, డివైడర్లను, సైడ్ డ్రైనేజీల తో పాటు వీధిలైట్లను బాగు చేయాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# చిరస్మరణీయుడు వైఎస్సార్

## నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్

అక్షర దర్బార్, నర్సంపేట : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహించింది. పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బత్తిని రాజేందర్ నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బత్తిని రాజేంద్ర మాట్లాడుతూ, వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు పేదల జీవితం మార్చాయన్నారు. ఆయన నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ రెండు సార్లు అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాలాయి శ్రీనివాస్, ఎర్ర యాకుబ్ రెడ్డి, వేముల సాంబయ్య గౌడ్, తుమ్మల పెల్లి సందీప్, మాదాసి రవికుమార్, ధోని కీర్తన, చిలువేరు రజిని భారతి, ముత్తినేని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# వార్డెన్లు స్థానికంగా ఉండాలి

## ఎమ్మార్పీఎస్ నేత నేరెళ్ల ఓదెలు మాదిగ



అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలంలోని హాస్టల్‌ల వార్డెన్లు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ డిమాండ్ చేశారు. వర్షాకాలంలో వాగులు, చెరువులు నిండే పరిస్థితుల్లో హాస్టల్ పిల్లల భద్రతకూ, బడికి హాజరుకు వార్డెన్లు పూర్తి బాధ్యత వహించాలని ఆయన అన్నారు. స్కూళ్లకు వెళ్లి అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించాలి. టీచర్లు కూడా హాజరుపై వార్డెన్లకు సమాచారం ఇవ్వాలన్నారు. టేకుమట్ల పంగిడిపల్లి గ్రామానికి చెందిన బాలుడు వాగులో పడి మృతి చెందిన ఘటనను ప్రస్తావిస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వార్డెన్లు హాస్టల్‌లలోనే ఉండాలని స్పష్టం చేశారు.

# కొడవటంచ ఆదాయం 10 లక్షలు



అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ కొడవటంచ స్వామివారి దేవస్థాన ఆదాయం రూ.10,45,963 లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో యస్.మహేష్ తెలిపారు.మంగళవారం దేవాదాయ శాఖ పర్యవేక్షకులు నందం కవిత ఆధ్వర్యంలో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకల హుండీ లను విప్పి లెక్కించగా నోట్ల రూపేణా రూ.9,57,940 లు,నాణెములు రూ.88,023 లు వచ్చాయని మొత్తం కలిపి రూ. 10 లక్షల 45 వేల 963 రూపాయలు వచ్చాయని తెలిపారు. హుండీలో వచ్చిన విదేశీ నోట్లు, వెండి బంగారు వస్తువులను తిరిగి హుండీ లోనే వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, ధర్మకర్తలు ఎం. శ్రీధర్, ఎం.ఓంకార్, ఏ రమేష్, ఎస్. సుదర్శన్, కే.జోగేందర్, ఇల్లి కళావతి రవి, బి.మల్లయ్య, కే.సాంబయ్య, ఏం. ఐలయ్య, ఏ.సంపత్, గ్రామస్తులు కె. సంపత్ రావు, డి.శ్యామ్ రావు, భజన బృందం సభ్యులు నిమ్మల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం పూర్ణ సొంతం

అక్షర దర్బార్, పరకాల : మానవత్వం పూర్ణాచారి సొంతమని మరోమారు నిరూపించారు పరకాల పట్టణ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ పూర్ణ చారి. శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన స్వర్గం రాజు ఇటీవల మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. ఆ కుటుంబం ఆర్థికంగా చాలా కష్టాలలో ఉందన్న విషయం తెలుసుకున్న పూర్ణ చారి మంగళవారం నేరేడుపల్లిలోని మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు, నగదు సహాయం అందజేశారు. ఈ ఘటనపై గ్రామస్తులు పూర్ణ చారిని అభినందిస్తూ, ఇది నిజమైన మానవత్వానికి నిదర్శనమని ప్రశంసలు కురిపించారు.





# సంక్షేమ పథకాల ప్రధాత వైఎస్సార్

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్, శాయంపేట : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా వైఎస్సార్ పేదల జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించాయని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చిందం రవి, మారపెల్లి రవీందర్, లడే రాజ్ కుమార్, మసికే కుమార్, మాడిశెట్టి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# పసిమొగ్గలపై
# బండెడు భారం

### పిల్లల భుజాలను వంచుతున్న ప్రైవేట్ స్కూళ్ల నిర్వాకం

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి:
పసివయసులోనే విద్యార్థులపై నిత్యం పెనుబాదేలా మారింది స్కూల్ బ్యాగుల భారం. ప్రైవేట్ పాఠశాలలు ఆర్థిక లాభాల కోసం చదువు పేరుతో విద్యార్థులపై అప్రయోజనమైన పుస్తకాలు, గైడ్లు, అసైన్‌మెంట్లు మోపుతున్నాయి. తల్లిదండ్రుల అభిప్రాయాలను దోచుకుంటూ... పిల్లల భుజాలపై విద్యను భారంగా మార్చుతున్నాయి.

**జీవో 22... కాగితాలకే పరిమితం**

2017లో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 22 ప్రకారం, విద్యార్థుల బస్తాల బరువు క్లాస్‌వారీగా పరిమితి ఉండాలి. కానీ ఇది అమలులో కనిపించదు. విద్యాశాఖ నిర్లక్ష్యంతో పాఠశాలలు నిర్భయంగా నిబంధనలు తుంగలో తొక్కుతున్నాయి.

### తరగతుల వారీగా గరిష్ఠ బరువు:

- 1–2 తరగతులకు: 1.5 కిలోలు
- 3–5 తరగతులకు: 3 కిలోలు
- 6–7 తరగతులకు: 4 కిలోలు
- 8–9 తరగతులకు: 5 కిలోలు
- 10వ తరగతికి: గరిష్ఠంగా 8 కిలోలు

అయితే ఈ నియమాలకు అనుగుణంగా ప్రైవేట్ పాఠశాలలు ప్రవర్తించటం లేదు. ఒక్కో విద్యార్థి సగటున 6–8 కిలోల వరకు బ్యాగులు మోస్తున్నారు. కొన్ని స్కూల్స్‌లో నర్సరీ పిల్లలకు కూడా బ్యాగుల్లో లంచ్‌బాక్స్, వాటర్ బాటిల్, పద్దెనిమిది రకాల పుస్తకాలు నింపి పంపిస్తున్నారు.

**అనారోగ్యం వైపు చిన్నారి అడుగులు**

ఈ అధిక బరువు కారణంగా చిన్న వయసులోనే విద్యార్థులు వెన్నునొప్పులు, మెడ నొప్పులు, జాయింట్ పెయిన్స్‌తో బాధపడుతున్నారు. శరీర विक◌ాసాన్ని దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. చదువే భారం కావడం ఎంతో దురదృష్టకరం.

### పరిష్కారానికి చొరవ అవసరం

**విద్యార్థుల భద్రత, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని..**

- **స్కూల్ యాజమాన్యాలు లాకర్లు ఏర్పాటు చేయాలి**
- **అవసరం లేని పుస్తకాలు స్కూల్ లోనే ఉంచే అవకాశం కల్పించాలి**
- **ఉపాధ్యాయులు టైం టేబుల్ కు అనుగుణంగా బుక్స్ ను సవరించాలి**
- **జీవో 22 అమలుకు విద్యాశాఖ చొరవ చూపాలి**





# ఈనెల 10 నుంచి ఇందిరా మహిళ శక్తి సంబరాలు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : భూపాలపల్లి జిల్లాలో జూలై 10 నుండి 16 వరకు ఇందిరా మహిళ శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించాల్సిందిగా జిల్లా డీపీఎం చౌహాన్ సూచించారు. మంగళవారం మొగుళ్లపల్లి వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి జిల్లా ఐబీ డీపీఎం చౌహాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల ఈసీ సభ్యులు హాజరై గత సంవత్సరం (2024–2025)లో సాధించిన ప్రగతిపై చర్చించారు. సెర్ప్ సీఈవో సూచనల మేరకు మహిళా సభ్యులు, వీవోఏలందరికీ మొగుళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో బ్లడ్ టెస్ట్ నిర్వహించారు. ఏపీఎం అంబాల రవివర్మ మాట్లాడుతూ, మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించి, సంఘాల బలోపేతానికి ఉపయోగపడే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు బత్తిని శ్రీనివాస్, ప్రవీణ్, గాజుల బాబురావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కొలిపాక రమాదేవి, కార్యదర్శి రేళ్ల సునీత, కోశాధికారి బత్తిని శిరీష, సిబ్బంది వడ్డేపల్లి బాలకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల సమ్మెకు జర్నలిస్టుల సంఘీభావం

అక్షర దర్బార్, పరకాల : జూలై 9న దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) పరకాల నియోజకవర్గ కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతోందని కన్వీనర్ కోగిల చంద్రమౌళి తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టంతోపాటు 44 కార్మిక చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ సమ్మె చేపడుతున్న కార్మిక సంఘాల ఆందోళనకు సంఘీభావంగా నిలుస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా జర్నలిస్టులందరూ సమ్మెలో భాగస్వాములై సంఘీభావం తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను
# పూర్తిచేయాలి

**–పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**




అక్షర దర్బార్, పరకాల : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నడికూడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని ఇందిరమ్మ కమిటీతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వనమహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని లబ్ధిదారులకు సూచించారు. పేద ప్రజలకు ఇళ్లు కల్పించాలన్న లక్ష్యంతోనే ఇందిరమ్మ పథకం తీసుకొచ్చినట్టు తెలిపారు. సమావేశంలో తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో విమల, ఇతర అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

అక్షర దర్బార్, శాయంపేట : రేపు జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఐఎన్టీయుసి మండల అధ్యక్షుడు మారేపల్లి రాజేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి, నాలుగు కార్మిక కోడ్ల రూపంలో తీసుకురావడం బాధాకరమన్నారు. ఈ కొత్త చట్టాల అమలుతో కార్మికులు సమ్మె చేసే హక్కును, ట్రేడ్ యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును, న్యాయమైన వేతనం కోసం బేరం చేసే హక్కును కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు.

# రైతును మోసం చేసిన కేసులో
# దుర్గం సురేష్‌పై కేసు



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : పట్టా చేస్తానని మోసపూరితంగా డబ్బులు వసూలు చేసిన ఘటనపై దుర్గం సురేష్ అనే వ్యక్తిపై మొగుళ్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బొరగాల అశోక్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. మొట్లపల్లి గ్రామానికి చెందిన రైతు గజ్జి ఐలయ్య 2018 నవంబర్ 27న చింతలపల్లి గ్రామానికి చెందిన లడే తిరుపతి రావు వద్ద నుండి సర్వే నం.120లో ఐదు గుంటల స్థలాన్ని రూ.2,65,000కు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ కూడా పూర్తి చేసుకున్నాడు. అనంతరం దుర్గం సురేష్ అనే వ్యక్తి తన పేరు వన్–బీలో ఉందని చెప్పి, ఆన్‌లైన్‌లో పేరు మారుస్తానని నమ్మబలికి, 2023 ఫిబ్రవరి 18న గ్రామస్తుల సమక్షంలో రూ.87,500 వసూలు చేశాడు. అయితే, ఆ తర్వాత రైతు పేరు నమోదు చేయకపోగా, భూమి మీద తనకే హక్కు ఉందంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని గజ్జి ఐలయ్య ఫిర్యాదులో పేర్కొన్నారు. జూన్ 23న పోలీసులకు ఫిర్యాదు చేసిన ఐలయ్య కుటుంబం దుర్గం సురేష్ నుంచి ప్రాణహానికీ బెదిరింపులకు గురయ్యామని తెలిపారు. ఈ నేపథ్యంలో అతనిపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ బొరగాల అశోక్ వెల్లడించారు. గతంలో కూడా దుర్గం సురేష్‌పై పలు కేసులు నమోదై, కొన్ని కోర్టులో విచారణలో ఉన్నట్లు తెలిపారు. మంగళవారం విచారణలో భాగంగా దుర్గం సురేష్‌కు నోటీసులు జారీ చేసినట్టు వెల్లడించారు.

# కాకతీయ హైస్కూల్లో
# వన మహోత్సవం



అక్షర దర్బార్, చిట్యాల : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవాన్ని చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎండి రాజు మహమ్మద్ ఆధ్వర్యంలో పలు రకాల మొక్కలను పాఠశాల ఆవరణలో నాటారు. విద్యార్థులచే మొక్కల నాటకం చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూలై నెల మొదటి వారంలో వన మహోత్సవాన్ని నిర్వహిస్తోందని, అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహమ్మద్ రాజు మాట్లాడుతూ, "వృక్షో రక్షతి రక్షితః" అనే నానుడిని గుర్తు చేస్తూ, చెట్లను రక్షిస్తే అవి మనలను రక్షిస్తాయని పేర్కొన్నారు. చెట్లు వాతావరణాన్ని సమతుల్యంగా ఉంచి, సకాలంలో వర్షాలు కురిసేలా చేస్తాయని, ఆక్సిజన్‌ను విడుదల చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని వివరించారు. విద్యార్థులు ఖాళీ ప్రదేశాల్లో, ఇళ్ల ముందు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మహమ్మద్ ఆఫీస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915